

నేటి దినపత్రిక
# సూర్య

సోమవారం
20 మే 2024
పేజీలు 8

ప్రకాశం
బాపట్ల








# అల్లర్లపై పోలీసులు అప్రమత్తం

**ప్రజల్లో ముందస్తు అవగాహనకు శ్రీకారం**

**ఒంగోలు ఆర్టీసి బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు ప్రత్యేక డ్రైవ్**

**ఆసక్తిగా తిలకించిన ప్రజానీకం**

**అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ హెచ్చరిక**

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** ప్రకాశం జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. సార్వత్రిక ఎన్నికల జరిగిన తర్వాత కూడా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్న అల్లర్లను జరుగుతున్నాయి. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నడంతో జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలపై నిగ్గా పెట్టారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో అల్లర్లు జరగకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ ఆధ్వర్యంలో ప్రజలకు ముందస్తు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో రిజర్వుడు పోలీసులు మారు వేశాలతో ధర్నా చేయగా అందులో కొందరు రాళ్లు పెట్రోల్ బాంబులు విసిరారు. ఆత్మ రక్షణ కోసం పోలీసు యంత్రాంగం వారిపై లాఠీచార్జి చేసింది. పేరుకేష్ ప్రయోగించింది. ఎంతకీ అల్లరి మూకల వెళ్లకపోవడంతో వాటర్ క్యానన్‌లు ప్రయోగించారు. ప్రజలంతా ఆశ్చర్యంగా తిలకించారు. కొద్ది సమయం ఏమి జరుగుతుందో అర్థం కాని ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. తర్వాత విషయం తెలుసుకొని పోలీసులు, ఆందోళనకారుల మధ్య జరుగుతున్న హోరా హోరీ పోరాట సన్నివేశాలను ఆసక్తిగా తిలకించారు.

కార్యక్రమం ముగిసిన అనంతరం జిల్లా ఎస్పీ సుమిత్ సునీల్ మీడియాతో మాట్లాడారు. ఎన్నికల అనంతరం కూడా జరుగుతున్న అల్లర్లను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల కౌంటింగ్ ఉన్న తరుణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాలతో గస్తీ ఉంటు ందన్నారరు. ఎవ్వరైనా మిగతాది 3లో..





## భైరవకోనలో జలకళ సందడి

4 లో




3 లో

## ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపొద్దు

## మట్టిఖర్చులకు నగదు అందజేత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పేరలి గ్రామంలోని మేకలవారి పాలెంకి చెందిన గుమ్మడి కళ్యాణ్ కి ఇటివల రోడ్డు ప్రమాదం జరుగగా పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డా. పేరలి బాలకృష్ణ మూర్తి సహాయ సహకారంతో కో ఆర్డినేటర్ పేరలి శ్రీనివాస రావు ,గేరా ఏసుబాబు చేతుల మీదుగా 3000 ఆర్ధిక సహాయంను ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాగిత విజయరాజు, జోగి రాజేష్, వడ్లమూడి మల్లిఖార్జున్, షేక్ సుభాని, మద్ధిబొయిన బులియ్య,షేక్ బాబావలి ,పేరలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ఇవాంజిలికల్ లూధరన్ పరిశుద్ధ దేవాలయం శతాబ్ది ఉత్సవాలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామం లో ఆంధ్ర ఇవాంజిలికల్ పరిశుద్ధ దేవాలయం శతాబ్ది ఉత్సవాలు లో కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘ పెద్దలు గొరిగిపూడి ఏబేలు, పెదపూడి నాగరాజు, గొరిగిపూడి యాకోబు, మైనేని మురళీకృష్ణ,కుటుంబం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు తదుపరి ఏ ఈ ల్ సి డెలికేట్ మెంబెర్స్, పీసీసీ మెంబెర్స్,సంఘ పెద్దలు సంఘస్తులు, యూత్, స్త్రీల సమాజం ఆధ్వర్యంలో మైనేని మురళీకృష్ణని దుశ్యాలువతో సత్కరించి ఆ దేవాదిదేవుని ఆశీస్సులు అందజేయడం జరిగినది, తదుపరి ఏ ఈ ఎల్ ఎసి సంఘం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ ప్రేమ విందు లో పాల్గొనటం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ, మండల క్రైస్తవ సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గార్లపేట రహదారి లో శ్రీ దొంతులమ్మ ఆలయంలో కొలువైయున్న శ్రీ పోలేరమ్మ తల్లి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన పొంగళ్ల మహొత్సవ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. వేద పండితులు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో ఎటువంటి కరువు, కాటకాలు లేకు ండా సకాలంలో వర్షాలు కురిపించి, ప్రజలను చల్లగా చూడాలని శ్రీ పోలేరమ్మ తల్లిని వేడుకున్నాను అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆర్ రామయ్య నాయుడు, ఆదిలక్ష్మి దంపతులు, కంటు గురవయ్య, టంగుటూరి గోవింద రావు, మాల కొండేశ్వర రావు, కాంచర్ల వీరబ్రాహ్మయ్య, ఒంగోలు న్యాయవాది శంకర్, బొట్టు శ్రీనివాసులు, చిన్ని గారి కొండలరావు, ఎస్ఎన్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ జిల్లా పోలీసు లక్ష్యం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికలవేళ, ఆ తర్వాత రోజున చోటు చేసుకున్న ఘటనల పై జిల్లా పోలీస్ శాఖ వేగంగా స్పందించి ఘటన ప్రదేశాలకు 5 నిమిషాలలోనే చేరుకొని నిష్పక్షపాతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించి శాంతి భద్రతలను పరిరక్షించడం జరిగిందన్నారు. పలు చోట్ల ఘర్షణలకు పాల్పడిన వారి పై కేసులు నమోదు చేసి అరెస్ట్ చెయ్యడం జరిగిందన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ, శాంతి భద్రతలు పరిరక్షించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహిస్తుందని ఎస్పీ తెలిపారు. చీరాలలో కూటమి అభ్యర్థి ఎం.ఎం. కొండయ్య ప్రయాణిస్తున్న వాహనంపై చీరాల మండలం గవినివారిపాలెంలో జరిగిన దాడి ఘటన పై చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైం.నంబర్ 133/2024 అండర్ సెక్షన్ 143,147,324 ఆర్/డబ్ల్యు 149 ఐపిసి, సెక్షన్ 131(1),(ఏ) ఆఫ్ అర్.పి యాక్ట్ 1951 గా కేసు నమోదు చేసి కారకులైన 6 గురిని అరెస్ట్ చేయడం జరిగింది.గవినివారిపాలెం పంచాయతీ పరిధిలో జరిగిన మరొక ఘటనపై నక్క వెంకటేశ్వర్లు ఇచ్చిన పిర్యాదు మేరకు చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి 5 గురు ముద్దాయిలను అరెస్ట్ చేయడం జరిగింది. చీరాల పట్టణం, వేటపాలెం మండలంలో వైకాపా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలపై, చీరాల 6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఆమంచి కృష్ణమోహన్ వైకాపా కార్యకర్తపై చేయి చేసుకున్న ఘటన పై, వైకాపా కార్యకర్తలు ఆమంచి కృష్ణ మోహన్ ప్రయాణించే వాహనంపై రాళ్ళ దాడికి పాల్పడిన ఘటనల పై చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ లో మొత్తం 5 కేసులు నమోదు చేయడం జరిగింది, వీటిలో ఇప్పటి వరకు 61 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.కొల్లూరు మండలంలో పోలింగ్ వేళ పలు గ్రామాలలో ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేసినట్లు కొల్లూరు పోలీస్ స్టేషన్ కు ఏటువంటి పిర్యాదులు రాలేదన్నారు.చెరుకుపల్లి మండలం రాంబొట్లవారిపాలెంలో జరిగిన ఘర్షణల పై చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ లో రెండు కేసులను నమోదు చేయడం జరిగిందని, ఘర్షణలకు పాల్పడిన 15 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. కర్లపాలెం మండలం, గణపవరానికి చెందిన రాజేశ్ అనే దళిత యువకుడి పై జరిగిన దాడి ఘటనలో 6 గురిపై కర్లపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చెయ్యడం జరిగిందని, ఈ ఘటన పై కర్లపాలెం ఏస్.ఐ పై కేసు నమోదు చేసి సస్పెండ్ చెయ్యడం జరిగిందని, ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉందని తెలిపారు. పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ఘర్షణలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ లు చేసినప్పటికీ కొన్ని పత్రికలు పూర్తి వివరాలను తెలుసుకోకుండా ప్రజలను అభద్రతా భావనలకు గురిచేసే విధంగా, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా కథనాలు ప్రచురించడం సరికాదన్నారు, పోలీస్ శాఖను సంప్రదించి కేసులకు సంబంధించిన వివరాలను తెలుసుకొని కథనాలను ప్రచురించాలని ఎస్పీ సూచించారు.ఇది ఇలా ఉంటే బాపట్ల మండలం వెస్ట్ పిన్నిపోయినవారి పాలెం లో జరిగిన అల్లర్లపై జిల్లా ఎస్పీ కార్యాలయం సమాచారం తెలపకపోవడం ఏమిటనేది ఆశ్చర్యంగా ఉంది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ కార్యాలయ వర్గాలను వివరణ కోరగా కొంత సమాచారం మాత్రమే తెలియజేస్తామని మిగిలిన సమాచారాన్ని బాపట్ల రూరల్ పోలీసులు అడిగి తెలుసుకోవాలి అని సమాధానం ఇచ్చారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, భారత పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నాయకుడు,భారత విప్లవోద్యమ పథ నిర్దేశకుడు, సిపిఐ(యం)మొదటి జాతీయ ప్రధానకార్యదర్శి కామ్రేడ్ సుందరయ్య “ చిత్రపటానికి సిపిఎం సీని యర్ నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు,వేము మోషేలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అద్దేపల్లి లో ఆదివారం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో భట్టిప్రోలు శాఖ కార్యదర్శి మురుగుడు సత్యనారా యణ మాట్లాడుతూ చిన్ననాటి నుండే తన ఇంటిలో దళితులకు వేరుగా, అగ్రవర్ణాలకు వేరుగా భోజనాలు జరుగుతున్నప్పుడు దానిని ప్రశ్నించాడన్నారు.ప్రజల ందరూ సమానంగా ఉండాలని వాదించాడు తన గ్రామంలోనే వస్తువులను అధిగ ధరలకు పేదలను మోసం చేస్తున్న వారిపై పోరాటాల నడిపాడు టౌన్ నుంచి సరుకులు తెచ్చి చౌక ధరలకు అమ్మేవాడు.చిన్ననాటి నుండే అంటరాని తనంపై, భూస్వాముల దోపిడీలపై తన గ్రామంలోనే పోరాటాలు నడిపాడని,తన పేరు చివరన ఉన్న రెడ్డి అనే పదం అగ్రకులానికి సూచకంగా ఉందని తొలగించుకుని సుందరయ్య గా మారాడన్నారు.ఆంధ్ర రాష్ట్రంలో భూస్వాములు కూలీ రేట్లు పెంచకుండా, దోపిడి చేస్తుంటే వ్యవసాయ కూలి సంఘాన్ని పెట్టి కూలి రేట్లు పెంచాడన్నారు.ఆఖరికి ప్రజా సేవకు బిడ్డలు ఆటంకం కాకూడదని పిల్లలు కూడా వద్దనుకున్న ఇటువంటి నేతలు కమ్యూనిస్టు పార్టీలోనే చూడగలం.కానీ నేడు రాజకీయాలు ప్రజా సేవ చేసే దానికన్నా వారి ఆస్తులను కాపాడుకునేందుకు ప్రజలను దోచుకునేం దుకు రాజకీయ పార్టీలు పెట్టుబడిదారులకు వ్యాపా రవేత్తలకు సీట్లను ఇచ్చి, పార్లమెంటుకు,అసెంబ్లీలకు పంపి ప్రజా సమస్యల గురించి లేవనెత్తే వాడే నేడు కరువయ్యే విధంగా చట్టసభలను మార్చి వేశారని అన్నారు.నేటి రాజకీయ నేతలు సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవ చేసేందుకు సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాసరావు,గోపాల్, పప్పుల అహరోను,మనోజ్ కుమార్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి





దర్శి, మేజర్‌న్యూస్: కమ్యూనిస్టు పార్టీ ఉధ్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శ ప్రయాం అని సిపియం దరిశి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. దరిశి సుందరయ్య భవనంలో 39వ వర్ధంతి సందర్భంగా సిపియం సీనియర్ నాయకులు సందు వెంకటేశ్వరరావు సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల వయస్సులోనే గాంధిజీ స్ఫూర్తితో స్వాతంత్రోధ్యమంలో పాల్గొని అరెస్టు అయ్యారని, ఇంటిలోనే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని 1932 లోనే వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి కూలిరేట్లు పెంచాలని, భూమిపంచాలని, గ్రామం మెత్తానికి కలిపి భోజనాలు చేయించారని అన్నారు. సిపియం వ్యవస్థాపక కార్యదర్శిగా , పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడిగా, తెలంగాణా రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి 10 వేల గ్రామాలలో 4 లక్షల ఎకరాల భూములకు పేద రైతులకు నిజాం నవాబు నుంచి పంచి పెట్టారని ఆయన చివరకు పేరులో కులం ఉందని రెడ్డి పదం తొలగించుకున్న మహానీయులు అని , ఆయన చూపిన భాటలో నడవాలని, ఆయన ఆదర్శం దేశానికి అవసరం అని కొనిఆడారు. ఈ వర్ధంతిలో సిపియం, సిఐటియు, మహిళా నాయకులు ఉప్పునారాయణ, నాగేశ్వరరావు, జాన్ సామ్యేల్, ఆదినారాయణ, లక్ష్మీ, పద్మావతి, రంగమ్మ, రమణ, మోహానరావు, రంగనాయకులు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శ ప్రాయుడు సుందరయ్య**

కొండపి, మేజర్‌న్యూస్: నిస్వార్ధపరుడు, పేదల కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి కె.జి.మస్తాన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు కామ్రేడ్ పుచలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ, కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ప్రజా అంకితం అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన వ్యవసాయ కార్మిక సంఘం ఈరోజు భారతదేశ వ్యాప్తంగా సంగం ఏర్పాటు చేసి తిండి అయినా పెట్టండి, పనైనా చూపండి మొదటి నినాదం చేసిన మహానీయుడు సుందరయ్య అన్నారు. ఆయన వారసులు ఉపాధి హామీ పథకాన్ని సాధించటం స్ఫూర్తిదాయక మైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, శివరామయ్య, సాయమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపొద్దు : డా. సురేష్‌కుమార్

## నగరంలో అంతర్జాతీయ క్యాండిల్ లైట్ స్మారక దినోత్సవ ర్యాలీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపొద్దని, వారి పట్ల ప్రేమ చూపించాలని ప్రకాశం జిల్లా లెప్రసీ టిబి, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారి డాక్టర్ సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకు ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని పాత రిమ్స్ హాస్పటల్ నుండి అద్దంకి బస్టాండ్ వరకు అంతర్జాతీయ క్యాండిలేట్ స్మారక దినం ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ వారికి ఆత్మ శాంతి కలగాలని ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. యువత విచక్షణ కోల్పోయి శృంగారం చేయడం ద్వారా చాలా మంది ప్రస్తుత పరిస్థితుల్లో యువత హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడుతున్నారన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సమాజంలో వ్యాప్తి చెందకుండా ఈ వ్యాధి బారినపడి ప్రజలు మరణించకుండా ప్రజలను ఈ వ్యాధి వల్ల కలుగు నష్టాలను ఈ వ్యాధి బారిన పడకుండా అంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్ని అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ప్రతి ఒక్కరిపైఉందని డాక్టర్ డి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల టిఏ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్, మేదరమెట్ల హెల్ప్ టిఐ ఓఆర్డబ్ల్యులు (అవుట్ ఇచ్ వర్కర్స్) కే. కృష్ణవేణి, మల్లేశ్వరి, ఏఎన్ఎం రాధా, హెల్ప్ పిఈలు ప్రకాశం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి కన్సల్టెంట్ పి. చంద్రమోహన్ పిపిఎన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. నరేంద్ర గ్రో పిఎంఎస్ కే. భాషా, సెనార్డ్ పిఎం సునీల్ లింక్ వర్కర్స్ జిల్లా మేనేజర్ స్వరూప్, పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్యకి ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్: పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగరంలో 30 సెంటర్స్‌లో సిపిఎం జెండాలను ఎగరవేసి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దిబ్బల రోడ్, బైపాస్ రోడ్డు గాంధీనగర్ సెంటర్ భగత్ సింగ్ కాలనీ బండ్ల మిట్ట సెంటర్ కోప్పోలు త్రోవగుంట సెంటర్ ఎఫ్సీఐ సెంటర్‌లో జండాల ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ సుందరయ్య దోపిడీకి వ్యతిరేకంగా వీర తెలంగాణ పోరాటానికి నాయకత్వం వహించారు. ప్రజలకు ఒక రూపాయికి గన్నవరం నియోజకవర్గంలో బియ్యం పంపిణీ చేశారు నిత్యవసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉండే ధరలకు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి.రమేష్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్‌డి హుస్సేన్, మహేష్ దారా వెంకటేశ్వర్లు, కొర్నెపాటి శ్రీనివాసరావు, శ్యామ్, యాసిన్, ఎస్‌కే హరికృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు ఎన్. రంగారావు ఏవీ పుల్లారావు, జి.ఆదిలక్ష్మి, జి.రాజ్యలక్ష్మి, బి. ముసలారెడ్డి, జి. భీష్మాచారి, ఎం. శ్రీనివాసులు, ఎస్కే పీర్ సాహెబు, ఎస్. హనుమంతరావు, బి. పేతురు, పి. నరసింహారావు, బి. భావనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాగులుప్పలపాడులో...**



స్పూర్తిప్రదాతకామ్రేడ్ పుచ్చపల్లి సందరయ్య అని సిపియం జిల్లా నాయకులు జె. జయంతి బాబు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పుగుండూరులో సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్బంగా జయంతిబాబు మాట్లాడూతూ నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేతగా ఎదిగారన్నారు. ఎన్నిఇబ్బందులు ఎదరైన తనునమ్మిన సిద్దాంతంకొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని అన్నారు నిరాడంబర జీవితం గడిపారన్నారు కార్మిక కష్టజీవుల పక్షాన నిలబడి భూస్వామ్య పెద్దదారులకు వ్యతిరేకంగా పోరాడన్నారు. పిచ్చిమానికల కొలతలను ఎదిరించారన్నారు. ఇంతడి నిరాడంబర జీవితం గడిపి ప్రజల పక్షాన ప్రజా సమస్యలపై పోరాడిన సుందరయ్య త్యాగాలను స్పూర్తిగా తీసుకొని ప్రజలగుండెల్లో స్థిరస్థాయిగా నిలవడంతో నేటికి అనేక ప్రాంతాల్లో ఆయన వర్ధంతి సభలు నిర్వహించి గుర్తు చేసుకొవడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం మండల కార్యదర్శి టి. శ్రీకాంత్, జి.తబసవపున్నయ్య, యు. వెంకటేశ్వర్లు, కె. సుబ్బారావు, కోటేశ్వరావు, రావెళ్ళ వెంకట్రావు, యు. శ్రీను, రామాంజనేయులు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# అల్లర్లపై పోలీసులు అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

కౌంటింగ్ రోజున కాని, తర్వాత కాని అల్లర్లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలంతా పోలీసులకు సహకరించాలని కోరారు.







# వేసవిలో ప్రతిరోజు చల్లటి నీటితో స్నానం చేస్తే ఏమవుతుంది? మంచిదేనా!!



చాలామంది వర్షాకాలం, శీతాకాలంలో వేడి నీళ్లతో స్నానం చేస్తారు. ఇక ఎండాకాలం వచ్చిందంటే ఉష్ణ తాపాన్ని తట్టుకోలేక చన్నీళ్ళతో స్నానం చేస్తూ ఉంటారు. ఎండాకాలంలో ప్రతిరోజు చన్నీళ్ళతో స్నానం చేస్తే ఏమవుతుంది? స్నానం చేయడం మంచిదేనా? చన్నీళ్ళ స్నానం వలన జుట్టు ఊడిపోతుందా? ఏమైనా అనారోగ్యాలు వస్తాయా? వంటి వివరాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చన్నీటి స్నానం వలన ఏం జరుగుతుందంటే వేసవికాలంలో చన్నీళ్ళతో స్నానం చేయడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రతిరోజు చన్నీళ్ల స్నానం చేయడం ఎంతో మంచిదని చెబుతున్నారు వైద్యనిపుణులు. చల్లటి నీటిలో స్నానం చేయడం వల్ల శరీరంలో ఉండే వాపులు, కండరాల నొప్పులు తగ్గుతాయని, రక్త ప్రసరణ మెరుగుపడుతుందని చెబుతున్నారు. అంతేకాదు మానసిక ఒత్తిడి కూడా తగ్గుతుందని, ఫలితంగా ఆరోగ్యంగా ఉంటామని చెబుతున్నారు వైద్యనిపుణులు. చన్నీటి స్నానంతో డిప్రెషన్ నుండి రిలాక్స్ చన్నీళ్ల స్నానం చేస్తే ఏదో జరిగిపోతుందన్న అపోహ వద్దని, చన్నీళ్ల స్నానం చేయడం వల్ల నాడీ వ్యవస్థ ప్రేరేపితం అవుతుందని చెబుతున్నారు. ఇది శరీరానికి కావలసిన శక్తిని ఇస్తుందని సూచిస్తున్నారు. వేసవిలో చన్నీళ్ళ స్నానం ఒత్తిడి కలిగించే హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తుందని సూచిస్తున్నారు. ఐదు నిమిషాల పాటు చన్నీటి స్నానం చేయడం వల్ల డిప్రెషన్ నుంచి ఉపశమనం లభిస్తుంది . ఇది ఫీల్ గుడ్ ఎండార్ఫిన్ హార్మోన్ ఉత్పత్తిని పెంచుతుంది. వ్యాధి నిరోధక శక్తి కోసం చన్నీటి స్నానం చన్నీటి స్నానం చేయడం వల్ల మన హృదయ స్పందన రేటు కరెక్ట్ గా మారుతుందని, రక్తపోటు తగ్గుతుందని, ఆక్సిజన్ సక్రమంగా తీసుకోగలమని చెబుతున్నారు. మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, వేసవిలో రోజు చన్నీళ్ళతో స్నానం చేస్తే ఎంతో మంచిదని సూచిస్తున్నారు. చర్మం, జుట్టుకు చన్నీటి స్నానం మేలు చల్లని నీళ్లతో స్నానం చేయడం వల్ల శరీరంలోని ల్యూకోసైట్లు ప్రేరేపితం అవుతాయి. ఇవి మనల్ని సాధారణ అనారోగ్యాల నుండి కాపాడతాయి. చన్నీటి స్నానం చేయడం వల్ల చర్మ రంధ్రాలను బిగుతుగా చేసి ఆయిల్ ఉత్పత్తిని తగ్గిస్తుంది. చర్మాన్ని, జుట్టు పొడిబారకుండా కాపాడుతుంది.

## భైరవకోనలో జలకళ సందడి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన జలపాతం వద్ద గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అధికంగా నీరు రావడంతో జలపాతం వద్ద జలకళ సందడి నెలకొన్నది. గత





సంవత్సరం అక్టోబర్ నవంబర్ నెలల్లో కురిసిన వర్షాలకు నామమాత్రంగా జలపాతం వద్ద నీరు ప్రవహిస్తూ గత అయిదు నెలలుగా కొంత మేర నీటిజార వస్తుండేది. గత వారంలో రెండు మూడు రోజులకు కురిసిన వర్షాలకు అధికంగా నీరుచేరడంతో రెండు కొండల మధ్య నయాగరా జలపాతం వలె పైనుండి నీరు కొంతమేర ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో భక్తులు పర్యాటకులు అధికసంఖ్యలో పాల్గొనడంతో జలపాతం వద్ద కోలాహలం నెలకొన్నది. వేసవి సెలవులు కావడంతో ఆదివారం భక్తులు పర్యాటకులు అధికసంఖ్యలో పాల్గొని జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఇఓ నారాయణరెడ్డి జలపాతం వద్ద దేవస్థానం వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుని ఏర్పాట్లు చేశారు.

## సామూహిక సత్యనారాయణ వ్రతం



ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ ప్రసన్న చెన్న కేశవ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం వైశాఖ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉపాలయమైన శ్రీ రమా వసుంధర సమేత సత్యనారాయణ స్వామి వారి సామూహిక సత్యనా రాయణ వ్రతాలు జరిగాయి. సుమారు 50 మంది భక్తులు శ్రీ



స్వామివారి వ్రతంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థం, అన్న ప్రసాదం వినియోగం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అర్చకస్వామి శ్రీధర్ నిర్వహించారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ పార్వతీ సమేత నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల



కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. నీలకంఠేశ్వర స్వామి దేవస్థానం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలో అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. దేవాలయం శివనామస్మరణలతో మారు మోగింది. స్వామి వారి కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# వాడవాడలా పుచ్చలపల్లి వర్ధంతి వేడుకలు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ముండ్లమూరు మండలంలోని శంకరాపురం మారెళ్ళ రాజగోపాల్ నగర్ గ్రామాలలో సుందరయ్య వర్ధంతి సభలు జరిగాయి. ఈ సందర్భంగా వెల్లంపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ భౌతికంగా మన మధ్యలేకపోయినా చరిత్ర పుటల్లో సజీవంగా నిలిచిపోయే వ్యక్తులు కొందరే ఉంటారు. అలాంటి అరుదైన వ్యక్తులలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య (పీఎస్) ఒకరు. నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1913 మే 1వ తేదీన భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. తొలినాళ్లలో ఆయన మీద గాంధీజీ ప్రభావం ఉండేది. 1930లో మాలపర్రు గ్రామంలో కాంగ్రెస్ సత్యాగ్రహ కార్యక్రమంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. అయితే క్రమంగా ఆయనలో కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లింది. మద్రాసు లయోలా కాలేజీలో చదువుతున్నప్పుడు కంభంపాటి సత్యనారాయణ, వీకే నరసింహన్, హెచ్‌డీ రాజాలతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో సోషలిస్ట్ సాహిత్యాన్నీ, కమ్యూనిస్ట్ మేనిఫెస్టోనూ అధ్యయనం చేశారు. అప్పుడే కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు అమీర్ హైదర్ ఖాన్ కమ్యూనిస్ట్ పార్టీలో పని చేయాలని ఆహ్వానించారు. దీంతో డిగ్రీ అయిపోయిన తర్వాత పీఎస్ ఫుల్‌టైమర్‌గా పార్టీలో చేరారు. 1934లో అమీర్ హైదర్ ఖాన్ అరెస్ట్ కాగా ఆయన బొంబాయి వెళ్లారు. అక్కడే సోషలిస్ట్ భావాలుగల వ్యక్తుల వివరాలు సేకరించి కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాణానికీ, విస్తరణకూ కృషి చేశారు. ఆ క్రమంలో 1938-1939లో ఇఎంఎస్ నంబూద్రిపాద్ పార్టీలో చేరారు. అలాగే తమిళనాడులో ఎంఆర్ వెంకట్రామన్, రామమూర్తి, తెలుగునాట మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, తరిమెల నాగిరెడ్డి, ఈశ్వరరెడ్డి పార్టీలోకి వచ్చారు. 1940 ఆంధ్ర మహాసభ నుండి రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, చిర్రావూరి లక్ష్మీ నర్సయ్య, దేవులపల్లి వేంకటేశ్వరరావు, భీమిరెడ్డి నరసింహారెడ్డి, ధర్మబిక్షం, కృష్ణమూర్తి, ఆరుట్ల రామచంద్రారెడ్డి ఇంకా మరెందరో నిజాం స్టేట్‌లో కమ్యూనిస్ట్ పార్టీలోకి వచ్చారు. అంతకు ముందే కవి మగ్దూమ్ మొహియుద్దీన్ కమ్యూనిస్ట్ పార్టీవైపు వున్నారు. 1946-1951 మధ్య జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వేలాది మంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు కోల్పోయారు. 1947 ఆగస్టు 15న దేశం స్వాతంత్ర్యం పొందినప్పటికీ తన సంస్థానం ప్రత్యేక రాజ్యంగా కొనసాగాలని నిజాం రాజు పట్టుపట్టాడు. ఈ స్థితిలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం నిజాం సంస్థానాన్ని విలీనం చేసుకోవడానికి యాక్షన్ ప్రారంభించింది. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటికి ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లో కొంత భాగంబీ నల్లగొండ జిల్లాలో మూడు వేల గ్రామాలు నిజాం, దొరల పాలన నుండి విముక్తి పొందాయి. పది లక్షల ఎకరాల భూమిని దేశ్‌ముఖ్‌ల, భూస్వాముల నుండి స్వాధీనం చేసుకొని దున్నేవారికి పంచారు. ఆయా గ్రామాలలో కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వాన గ్రామ రాజ్యాల ఏర్పాటుతో నిజాం పాలన బలహీనపడింది, మరోవైపు భారతసైన్యం ప్రవేశించడంతో నిజాం రాజు విలీనానికి అంగీకరించాడు. విలీనం తర్వాత భారత సైన్యం కమ్యూనిస్ట్ దళాలతో తలపడి చాలామందిని చంపింది. కమ్యూనిస్ట్ నాయకులు, దళ సభ్యులు అజ్ఞాతంలోకి వెళ్లారు. అత్యంత శిక్షణ పొందిన భారత సైన్యంతో సాధారణ ఆయుధాలతో పోరాడలేని పరిస్థితి వచ్చింది. ఈ స్థితిలో పోరాట విరమణకు సంబంధించి దళాలతో చర్చించి నిర్ణయం తీసుకోవడానికి సుందరయ్య మారుపేరుతో రహస్యంగా పోరాట ప్రాంతాలలో పర్యటించారు. పలు మార్లు దళ సభ్యులూ, పార్టీ నాయకులతో మాట్లాడిన తర్వాత సాయుధ పోరు విరమించేందుకు నిర్ణయం తీసుకున్నారు. 1955 నుంచి 1957 వరకు మొదటి రెండేండ్లు ఆంధ్ర శాసనసభలో, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సభ్యుడిగా, ఇంతకు ముందు రాజ్యసభ సభ్యుడిగా సుందరయ్య పనిచేశారు. ఆయన సునిశిత పరిశీలన, అధ్యయనాలకు 'సాయుధ తెలంగాణ పోరాటం-గుణ పాఠాలు', 'ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర నీటి పథకం' రచనలు అద్దం పడతాయి. 1934లో ఉమ్మడి పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఆ తర్వాత 1964లో పార్టీ చీలిక తర్వాత ఏర్పడిన సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పీఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేశారు. జీవితాంతం కమ్యూనిస్ట్ ఉద్యమ విస్తృతికి అవిశ్రాంతంగా పని చేసిన ఆయన 1985 మే 19న భౌతికంగా అస్తమించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న విద్వేష రాజకీయాలను తిప్పికొడుతూ సామరస్య జీవనాన్ని కాపాడుకోవడమే సుందరయ్యకు మన మిచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. శంకరాపురంలో సిపిఎం జెండాను పార్టీ సభ్యుడు బి.మదన్ మోహన్ ఆవిష్కరించగా ఆర్‌ఆర్ నగర్‌లో పి.ఏడుకొండలు, ఎస్‌కె మీరావలి సుందరయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాజా రమేష్, మల్లేశ్వరి, నారాయణ, శ్రీను, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపరాదు

అద్దంకి, మేజర్ న్యూస్: ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపరాదని వారిపట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐ సి టి సి కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అంతర్జాతీయ క్యాండిల్ లైట్ స్మారక దినం పురస్కరించుకుని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, బాపట్ల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి మరియు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలో రామ్ నగర్ నుండి బంగ్లారోడ్ వరకు



ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధితో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని ఈ ర్యాలీ నిర్వహించడం జరిగినదిని, అంతేకాకుండా ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వారికి మనోధైర్యం కలిగించి హెచ్‌ఐవి వ్యాధి సమాజంలో ప్రబలకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధిగ్రస్తుల క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూ పోషకాహారం తీసుకుంటూ ఉంటే ఈ వ్యాధి ప్రాణాంతకం కాదని అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు వినియోగం ద్వారా యువత విచక్షణ కోల్పోయి శృంగారం చేయడం ద్వారా చాలామంది ప్రస్తుత పరిస్థితుల్లో యువత ఎయిడ్స్ బారిన పడుతున్నారని సమాజానికి చాలా ప్రమాదకరమైన పరిణామమని దీన్ని అందరూ గమనించి స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ సంస్థలు ప్రజల భాగస్వామ్యంతో ఒకరికొకరు సమన్వయంతో హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధి సమాజంలో వ్యాప్తి చెందకుండా ఈ వ్యాధి బారినపడి ప్రజలు మరణించకుండా ప్రజలను చైతన్య చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఓ ఆర్ డబ్ల్యు ఔట్రిచ్ వర్కర్స్ కరుణ, శ్రావణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఈ కె మల్లేశ్వరి, పార్వతి, శివ పార్వతి లు మరియు మహిళలు పాల్గొన్నారు.



## ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, సిపిఎం అఖిలభారత వ్యవస్థాపక కార్యదర్శి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా ఉలవపాడులోని వరిగచేను సంఘంలో సిపిఎం జెండాను మండల నాయకురాలు కొమరగిరి శేషమ్మ ఆదివారం ఆవిష్కరించారు. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యకర్తలు జోహార్లు అర్పించారు. మండల కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడుతూ సుందరయ్య ఉన్నత కుటుంబంలో జన్మించినా తన జీవితాంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని ఆయన ఔన్నత్యాన్ని కొనియాడారు. తన గ్రామంలో అంటరానితనానికి వ్యతిరేకంగా చిన్ననాటి నుండే సహపంక్తి భోజనాలు పెట్టారని, కూలి రేట్లు పెంపుదలకు కృషి చేశారని, నిస్వార్థ ప్రజా సేవకుడని, 5 ఏళ్లు పార్లమెంటు సభ్యులుగా, 15 ఏళ్లుగా శాసనసభ్యుడిగా పనిచేసిన సైకిల్ మీదే వెళ్లాడని తెలిపారు. తన యావదాస్తిని పేద ప్రజలకు పంపిణీ చేసిన నిస్వార్థ ప్రజా సేవకుడని తెలిపారు. వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి 10 లక్షల ఎకరాల భూమి లేని నిరుపేదలకు దక్కే విధంగా కృషి చేశారని తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో సుందరయ్య జీవితం ఎంతో ఆదర్శ ప్రాయమని, ఆయన ఆశయ బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యకర్తలు కొమరగిరి శ్రీను, నాగేశ్వ రమ్మ, కె.నాగరాజు, శివమ్మ, యశోద, వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ముందుగా స్వామి వారికి దేవస్థానం అర్చకులు యం. సత్య నారా యణశర్మ యం. ప్రసాదు శర్మ ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారిని దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం మహానైవేద్యం కార్యక్రమం నిర్వహించి తదుపరి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, పలువురు భక్తులు, అర్చకబృందం, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి ఉగ్ర గెలుపు

### ...ఉమ్మడి ప్రభుత్వం ఖాయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గెలుపు అదేవిధంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని మండల టిడిపి నాయకులు అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల టీడీపీ యువనేత మన్నేపల్లి సురేష్ ఆధ్వర్యంలో పలువురు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో చరిత్రలో నిలిచేవిధంగా టీడీపీ ఉమ్మడి అభ్యర్థి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలు టిడిపిని ఆదరించి ఉగ్రన్నకు అండగా నిలిచి ఓట్లువేశారని అదేవిధంగా రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి ఉమ్మడి ప్రభుత్వం 130పైగా సీట్లుసాధించి అధికారం చేపట్టడం ఖాయమని రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు ఎన్డీఏ కూటమికి మద్దతుగా నిలిచినట్లు రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని టిడిపికి అండగా నిలిచిన ప్రతిఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ సమావేశంలో మన్నేపల్లి సురేష్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు(యస్‌యస్ఆర్), బోయినమహేంద్ర, రుసుం షాన్(వార్డుమెంబర్) తదితరులు పాల్గొన్నారు.



## చీమకుర్తిలో 'పుచ్చలపల్లి' కి ఘననివాళులు

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాజకీయాల్లో కార్పొరేట్ల ఆధిపత్యాన్ని నివారించి దామాషా ఎన్నికల పద్ధతి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి పి.వెంకట్రావు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పంగులూరి క్రిష్ణయ్య భవన్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభ జరిగింది. తొలుత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు



లర్పించారు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో వెంకట్రావు మాట్లాడుతూ బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ రావాలంటే డబ్బు పాత్రలేని ఎన్నికల వ్యవస్థ రావాలన్నారు. దామాషా ప్రాతిపదికపై ప్రజాప్రతినిధులు ఎన్నికవ్వాలన్నారు. ప్రతి పార్టీకి ఎన్నికలయ్యే ఖర్చును ప్రభుత్వాలే భరించాలి. ఇచ్చిన హామీలు అమలు చేయని పార్టీలను, ప్రజాప్రతినిధులను రీకాల్ చేసే హక్కు ప్రజలకుండాలని, ప్రజలకు మత స్వేచ్ఛ ఉండాలని, మతాన్ని రాజకీయాలకు దుర్వినియోగం చేయడాన్ని నిషేధించాలన్నారు. దేశంలో రాష్ట్రంలో యువత, ప్రగతిశీల, ప్రజాస్వామికవాదులు మతోన్మాద రాజకీయాన్ని కార్పొరేట్ ఆధిపత్యాన్ని ఎదుర్కోవడానికి నూతన రాజకీయ సంస్కృతి కోసం ముందుకొచ్చి పోరాడటమే సుందరయ్యకి అర్పించే ఘనని వాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు క్రిష్టిపాటి చిన్నపరెడ్డి, పులి ఓబుల్‌రెడ్డి, చిట్టేల కొండయ్య, సభ్యులు కె.శ్రీను, కనకరాజు, బి.ఆంజనేయులు, పి.ఏడుకొండలు, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుంది

## జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్





చీరాల, మేజర్‌న్యూస్: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపిఎస్ హెచ్చరించారు. మే 19 న ఆదివారం చీరాల రూరల్, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ లను ఎస్పీ సందర్శించారు. ఎన్నికల సమయంలో, ఎన్నికల అనంతరం నమోదైన కేసు ఫైల్ లను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, ఎన్నికల కౌంటింగ్ రోజు, తదనంతరం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు



చోటు చేసుకోకుండా తీసుకోవలసిన భద్రత చర్యల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ



చీరాల నియోజకవర్గ పరిధిలోని చీరాల రూరల్, చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధులలో ఎన్నికల రోజున, ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ఘర్షణల పై నమోదైన కేసులను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క కేసు యొక్క స్థితిని, పురోగతిని అధికారులని అడిగి తెలుసుకొని, తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకి పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే కేసులలో ముద్దాయిలుగా ఉన్న వారిని అరెస్ట్ చేసి కొందరికి నోటీసులు జారి చెయ్యడం జరిగిందని, ఈ కేసులోని ముద్దాయిల మీద నిరంతర నిఘా ఉంటుందని, వారి చర్యలు మరల పునరావృతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వరుసగా నేరాలలో పాల్గొంటున్న వారి మీద రౌడీషీట్ తెరవబోతున్నామని, వారి ప్రవర్తనను మార్చుకోకపోతే జిల్లా బహిష్కరణ చేయటానికి కూడా వెనుకాడబోమని తెలిపారు. జూన్ 4 న ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కౌంటింగ్ కి ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, అల్లర్లలో పాల్గొనే వారి వాహనాలు సైతం సీజ్ చేస్తామన్నారు. పట్టణ ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు చీరాల డిఎస్పి బి. ప్రసాద్ గారు, చీరాల రూరల్ సిఐ, చీరాల 2 టౌన్ సిఐ, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 'మాగులూరి జయరాం'కు ఘననివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి మండలంలోని చీమలమర్రి గ్రామంలో వైసీపీ నాయకుడు మాగులూరి జయరాం మూడవ వర్ధంతిని ఆదివారం ఘనంగా జరిపారు. మాగులూరి జయరాం చిత్రపటానికి చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. మాగులూరి జయరాం పార్టీకి చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అత్యాల అంకయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ భాషా, పాలడుగు సుబ్బారావు, అత్యాల అంకయ్య, అత్యాల కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కంఠంభూమి ఆక్రమణ

- తాహసిల్దార్ ఆదేశాలు బేఖాతర్
- గత తహసిల్దార్ మూడుసార్లు బోర్డు ఏర్పాటు చేసిన తొలగించిన వాలంటీర్
- కందులవారిపల్లిలో గ్రామ కంఠం భూమి ఆక్రమణ చేసిన వాలంటీర్
- తడికలతో కంచె వేసి ఆక్రమణ
- ఆక్రమణ గ్రామ కంఠంలోనే ప్రభుత్వ బోరు
- పట్టించుకోని పంచాయతీ, రెవిన్యూ అధికారులు



పామూరు, మేజర్‌న్యూస్: గ్రామ నడి ఊరిలో ఖాళీగా గ్రామ కంఠం భూమి ఉంది. ఇదే అదునుగా భావించిన గ్రామ వాలంటీర్ ఆ గ్రామ కంఠాన్ని కబ్జా చేశారు. ఆ భూమి వెబ్ ల్యాండ్‌లో గ్రామకంఠంగా నమోదైంది. మండలంలోని కందులవారిపల్లి గ్రామంలో ఊరి మధ్యలో ఖాళీగా ఉన్న గ్రామకంఠం భూమిపై అదే గ్రామానికి చెందిన వాలంటీర్ గురుస్వామి కన్నేశారు. ఆక్రమించిన గ్రామ కంఠం స్థలం చుట్టూ తడికలతో చుట్టి ఆక్రమించారు. గ్రామకంఠ భూమిని వాలంటీర్ ఆక్రమించారన్న విషయం తెలుసుకున్న గతంలో తహసిల్దార్ మూడుసార్లు గ్రామ కంఠం భూమిలో బోర్డు ఏర్పాటు చేసి ఉన్నారు. గ్రామ కంఠం భూమి ఆ భూమిలో ఎవరైనా ప్రవేశిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. గత తాహసిల్దార్ ఏర్పాటు చేసినటువంటి హెచ్చరిక బోర్డు తొలగించి తడికలతో ఆక్రమింప చేశారు. ఆక్రమణకు గురైన గ్రామకంఠం భూమి లోపల ప్రజలకు నీరు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి బోరు ఆక్రమణదారుల కంచె లోపల ఉంది. ఇంతా జరుగుతున్న పంచాయితీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొర తీసుకొని ఆక్రమణలను తొలగించి అందులో బోర్డు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# శబరి సీట్ ఎడ్జ్ థ్రిల్లర్

వెర్సటైల్ యాక్టర్ వరలక్ష్మీ శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించిన 'శబరి' మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని మహర్షి కూండ్ల సమర్పణలో మహా మూవీస్ పతాకంపై మహేంద్రనాథ్ కూండ్ల నిర్మించారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో విడుదల కానున్న సందర్భంగా వరలక్ష్మీ శరత్ కుమార్ తెలుగు మీడియాతో ముచ్చటించారు. ఆ ఇంటర్వ్యూ విశేషాలు...



**శబరి ప్రయాణం ఎలా, ఎప్పుడు మొదలైంది?**

'క్రాక్'కు సంతకం చేయడానికి ముందు 'శబరి' కథ విన్నా. నాకు బాగా నచ్చింది. కథపై నమ్మకంతో ఈ సినిమా చేస్తానని చెప్పాను. అయితే, షూటింగ్ చాలా రోజుల తర్వాత స్టార్ట్ చేశా. టిపికల్ రెగ్యులర్ నెగెటివ్ షేడ్ రోల్ కాకుండా కొత్త పాత్ర చేశా. అర్థిస్టుగా నేను ఈ పాత్ర చేయగలనని దర్శక నిర్మాతలు నమ్మారు. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయడానికి వాళ్ళు ముందుకు వచ్చారు. అందుకు వాళ్లను మెచ్చుకోవాలి. ఖర్చు విషయంలో నిర్మాత రాజీ పడకుండా సినిమా తీశారు. ఇదొక సైకలాజికల్ థ్రిల్లర్. అందరికీ నచ్చుతుంది.

**దర్శక నిర్మాతలు కొత్తవాళ్లు... ఈ సినిమా చేయడం రిస్క్ అనిపించలేదా?**

లైఫే రిస్క్ అండీ. హిట్స్, ఫ్లాపులను ఎవరూ జడ్జ్ చేయలేరు. 'హనుమాన్' చిన్న సినిమా అనుకున్నారు. పెద్ద హిట్ అయ్యింది. 'నాంది', 'కోట బొమ్మాళీ పీఎస్' సినిమాలు అంత మంచి విజయాలు సాధిస్తాయని ఊహించలేదు. మేం ఒక డిఫరెంట్ సినిమా చేశాం. ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది.

**కొత్త నిర్మాతలు ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు కొన్ని భయాలు ఉంటాయి. నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల మీకు ఎలాంటి నమ్మకాన్ని కలిగించారు?**

'శబరి' ప్రెస్మీట్ చూస్తే అందరూ నిర్మాత గురించి మాట్లాడారు. ఎందుకంటే... ఆయన జెన్యూన్ పర్సన్. ఎవరినీ చీట్ చేసే మెంటాలిటీ లేదు. అడగక ముందు పేమెంట్ వస్తుంది. బడ్జెట్ దాటినా మధ్యలో వదలకుండా సినిమా పూర్తి చేశారు.

**గణేష్ వెంకట్రామన్ సినిమాలో మీకు అపోజిట్ క్యారెక్టర్ చేశారా? మీ మధ్య యాక్షన్ సీన్లు ఉన్నాయా?**

సినిమాలో చూడండి. స్క్రీన్ ప్లే డ్రివెన్ సినిమా 'శబరి'. ప్రేక్షకులకు కొత్త థ్రిల్ ఇస్తుంది. డిఫరెంట్ యాక్షన్ ఉంటుంది. నేచురల్ ఫైట్ సీక్వెన్సులు ఉంటాయి.

**యాంగ్రీ విమెన్ రోల్స్, హీరోతో ప్యారలల్ రోల్స్ చేస్తున్నారు. ఈ సమయంలో తల్లి పాత్ర అంటే ఎలా ఫీలయ్యారు?**

నా తొలి సినిమా 'పోడా పోడి'లో మదర్ రోల్ చేశా. 'పందెం కోడి 2'లో చేశా. నేను ఓ యాక్టర్. నచ్చిన క్యారెక్టర్ వచ్చినప్పుడు చేస్తాను. ఇమేజ్ వంటివి పట్టించుకోను. సినిమాలో ప్రేక్షకులకు ఏం చూపిస్తే అది యాక్సెప్ట్ చేస్తారు. కంటెంట్ బావుంటే ప్రేక్షకులు సినిమా చూస్తారు.

**'శబరి' సినిమాలో మీ రోల్ ఏమిటి? ఛాలెంజింగ్ అనిపించిన మూమెంట్?**

యాంగ్రీ యంగ్ లేడీ కాదు. ఓ సాధారణ అమ్మాయి. భర్తతో సమస్యల కారణంగా, అతని నుంచి వేరుపడి కుమార్తెను ఒంటరిగా పెంచుతుంది. ఆమెకు ఏమైంది? అనేది కథ. సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేసే అవకాశం లభించింది. లౌడ్ మూమెంట్స్ ఉండవు. కుమార్తెను కాపాడుకునే టప్పుడు తల్లికి వచ్చే కోపం వేరు, సాధారణంగా వచ్చే కోపం వేరు. డిఫరెంట్ యాంగర్ చూపించే అవకాశం వచ్చింది. మదర్ అండ్ డాటర్ కనెక్షన్ మూవీలో హైలైట్ అవుతుంది. కూతుర్ని కాపాడుకోవడం కోసం తల్లి ఏం చేసిందనేది కథ.

**మెయిన్ లీడ్ చేసేటప్పుడు ప్రెజర్ ఏమైనా ఉంటుందా?**

హిట్స్, ఫ్లాపులు నా చేతుల్లో లేవు. ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. వాళ్లకు మంచి సినిమాలు ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. ప్రేక్షకులు నచ్చే విధమైన నటన ఇవ్వాలనే ప్రెజర్ ఉంది. థియేటర్ నుంచి బయటకు వచ్చే ప్రేక్షకుడు ఆమె పెర్ఫార్మన్స్ బాలేదని అనుకోకూడదు.





**నిర్మాతకు మరో సినిమా చేస్తానని మాటిచ్చారట?**

చేస్తాను. మంచి కథతో వస్తే తప్పకుండా చేస్తా.

**మీ సినిమాల గురించి కాబోయే భర్త నికోలయ్ ఏం చెబుతారు?**

బాలేదంటే బాలేదని చెబుతారు. బావుందంటే బావుందని చెబుతారు. ఆయనకు బాలేదని చెప్పే అవకాశం లేదు (నవ్వులు). ఇప్పటి వరకు బావుందని చెప్పారు.

**పెళ్లి ఎప్పుడు?**

ఈ ఏడాది ఉంటుంది.

**నెక్స్ట్ ఏమి సినిమాలు?**

'కూర్మ నాయకి' సినిమా విడుదలకు సిద్ధమైంది. తమిళంలో ధనుష్ గారి సినిమాతో పాటు మరో సినిమా చేస్తున్నా. కన్నడలో సుదీప్ గారి 'మ్యాక్స్' చేశా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. కన్ఫర్మ్ అయ్యాక ఆ వివరాలు చెబుతా.

## జె ఈ ఈ మెయిన్స్ లో పవన్ రెడ్డి ప్రతిభ




కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనం దాయపాలెం గ్రామానికి చెందిన అక్కల పవన్ రెడ్డి జె ఈ ఈ మెయిన్స్ లో ప్రతిభాకనబరిచాడు.ఈ సందర్భంగా పవన్ రెడ్డి తల్లిదండ్రులు , ప్రముఖ అక్వా వ్యాపార వేత్త అక్కల రమణారెడ్డి కుమారుడిని విజయ వాడలోని శ్రీ భవిష్య కాలేజ్ లో కళాశాల యాజమాన్యం వారు ఆదివా రం రమణారెడ్డి దంపతుల చేతుల మీదుగా పవన్ రె డ్డిని ఘనంగా సన్మానింపచేశారు. పాతనందాయపాలెం గ్రామస్తులు పవన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్వరలో టీటీడీ కళ్యాణమండపం ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలం పాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలోని నారాయ ణస్వామి దేవస్థానం సమీపంలో నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభంకాని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం మరమ్మత్తులు చేపట్టి త్వరలోనే ప్రారంభించ నున్నట్లు పంచాయతీ సర్పంచ్ షేక్ ఖాదరబీబుజ్జి తెలి పారు. సుమారు పన్నెండు సంవత్స రాల క్రితం నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభం చేయకుండా ఉపయోగంలో లేని విషయాన్ని టిటిడి మాజీ చైర్మన్, రాజ్యసభ సభ్యు లు వైవి సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ప్రత్యేకచొ రవ తీసుకుని నిర్వాహణకు టెండర్లు పిలవడంతో రవి ఇంజనీరింగ్ సంస్థ టెండర్ దక్కించుకోవడంతో చిన్నచిన్న మరమ్మతులు చేపట్టి త్వరలోనే ప్రారంభిస్తామని రవి ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు తెలిపినట్లు బుజ్జి అన్నారు. ఈసందర్భంగా ఆదివారం గ్రామస్థులతో కలిసి కళ్యాణమండపం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఉన్నారు.

## పిడుగుపాటుకు వ్యక్తి మృతి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవేంద్ర విజయనగర్ కాలనీకి చెందిన అలగసాని నారాయణ 37 అకాల వర్షానికి పిడుగు పాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శనివారం జరిగింది. అలగసాని నారాయణ తన ఇంటి ముందు ఉన్న చెట్టు కింద కోడి పిల్లలు ఉరుములు మెరుపులకు అరుస్తుండగా వాటిని ఇంటి లోపలికి తోలుకు రావాలని ఇంటి నుండి బయట ఉన్న చెట్టు కిందకు రాగానే ఒక్కసారిగా పిడుగు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణ ఎదురు బొంగులను గంపలు బుట్టలుగా అల్లుకుని భార్య పిల్లలను పోషించుకుంటాడు. ఇతనికి భార్య ఇద్దరు అమ్మాయిలు ఒక అబ్బాయి ఉన్నారు. నారాయణ మృతితో దేవేంద్ర విజయనగర్ కాలనీ వాసులంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. నారాయణ వ్యక్తిగతంగా అందరితో మంచిగా ఉంటూ కూలి పనులు చేసుకుని కొంపలు బుట్టలు అల్లుకుని జీవనం సాగిస్తుంటాడు దీంతో ఇరుగుపొరుగు గ్రామాల్లో అందరితో మంచిగా ఉంటూ భార్యాపిల్లలను పోషించుకుంటాడనీ నారాయణ మృతి పట్ల గ్రామస్తులంతా ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నారు నారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డివిఎన్ కాలనీ ప్రజలు మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అడహక్ కమిటీ ఏర్పాటు

రాచర్ల, మేజర్‌న్యూస్: సగర (ఉప్పర) భగీరథ వంశస్థుల సేవా సంఘం ఆదివారం శ్రీ కాళికా భ్రమరాంబ ఆలయం నందు అడహక్ కమిటి ఏర్పాటు చేయుటకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు జూటూరు చిన్న సుబ్బరాయుడు (నెమలిగుండ్ల రంగస్వామి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సగర వంశస్తుల కులదైవం భగీరథ స్వామి ఆలయం అభివృద్ధి గురించి, నెమలిగుండ్ల రంగస్వామి ఆలయం దగ్గర అన్నదాన సత్రం నిర్మాణం గురించి చర్చించారు. ఈ సమావేశం కు మార్కాపురం సగర సంఘ కమిటీ గౌరవాధ్యక్షులు సతికెల రామకృష్ణ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, సెక్రటరీ ఎం.వీరాంజనేయులు, గౌరవ సలహాదారు వై.బాల శంకర్ రిటైర్డ్ ప్రిన్సిపాల్, పాల్గొని సంఘ బాధ్యతలు నిర్వహణ సూచనలు చేశారు. గిద్దలూరు, రాచర్ల, కొమరోలు పరిధిలోని(జోన్) సగర వంశస్తుల సేవా సంఘం అడహక్ కమిటీని ఎన్నుకున్నారన్నారు. కన్వీనర్‌గా కూరాకు మూర్తయ్య, కో కన్వీనర్‌గా దం



డూరి సోమయ్య, సభ్యులుగా కొప్పుల నరసింహులు, గుడిశెట్టి రామసుబ్బయ్య, గిద్దలూరు కాశయ్య విలేఖరి, దండ బోయిన పెద్ద రమణ, గిద్దలూరి మద్దిలేటి, పి.కృష్ణమూర్తి దుర్వేసుల అల్లూరయ్య, కాకర్ల రంగనాయకులు, డి.రామకృష్ణ, వై.అమరేశ్వర్, మాజీ ఉప విద్యాశాఖ అధికారి జూటూరు చిన్న సుబ్బరాయుడు, ఎగ్గోని వెంకటేశ్వర్లు టీచర్, చింతా నారాయణ, కొప్పుల నరసింహులు, ఎగ్గొని రామకృష్ణ ఐరన్ షాప్, కాకర్ల పెద్ద రంగన్నపై కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అయినది.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి







కనిగిరి, మేజర్‌న్యూస్: కారు, ఆటో ఢీకొని ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘ టన కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ వద్ద గల ఇం డియన్ ఆయిల్ పెట్రోలు బంకు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. ఒంగోలు నుండి కనిగిరి వైపు వస్తు న్న కారు... కనిగిరి నుండి కాశిరెడ్డి కాలనీకి వెళ్తున్న ఆటోను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయా ణిస్తున్న దేవాంగ నగర్ కు చెందిన బత్తుల విష్ణు నారాయణ (57) అక్కడికక్కడే మృతి చెందగా, ఆటో లో ప్రయాణిస్తున్న కాశిరెడ్డి కాలనీకి చెందిన గుండ్ల తోటి గురవమ్మ, అమ్మనబోలు కస్తూరి, రామకృష్ణలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు చికిత్స కోసం కనిగిరి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించగా అమ్మనబోలు కస్తూరి (31)చికిత్స పొందుతూ మృతి చెందింది. ప్రమాదానికి కారకులైన కారు డ్రైవర్‌తో పాటు అందులో ప్రయాణిస్తున్న వారు కారు అక్కడే వదిలేసి పరారయ్యారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై టి.త్యాగరాజు రోడ్డు ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో విష్ణు నారాయణ మృతదేహాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :పుచ్చలపల్లి సుందరయ్య ఆశ యాలను ముందుకు తీసుకెళ్దామని సిపిఎం రాష్ట్ర కమి టీ సభ్యులు జాలా అంజయ్య పిలుపునిచ్చారు. పుచ్చ లపల్లి సుందరయ్య వర్ధంతి కార్యక్రమం ఆదివారం సుం దరయ్య భవనం ఆవరణంలో జరిగింది. ఈ కార్య క్రమ ంలో జాలా అంజయ్య మాట్లాడుతూ సుంద ర య్య దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అని పేర్కొ న్నారు. సుందరయ్య చాలా చిన్న వయ సులోనే కమ్యూ నిస్టు ఉద్యమంలోకి వచ్చారన్నారు. ఆనాడు పార్టీ పిలు పుమేరకు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా మద్రాసులో జరిగిన పోరాటంలో పాల్గొ న్నారని తెలి పారు. జైలుకు కూడా వెళ్లారన్నారు. దక్షిణ భారతదేశం లో కమ్యూనిస్టు పార్టీ నిర్మించే దాంట్లో కీలకపాత్ర వహించారని అన్నారు. ఏపీలోనూ సిపిఎం ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించే ందుకు అనేక పోరాటాలు ఆంధ్ర రాష్ట్రంలో చేశారన్నారు. పార్టీలో అంతర్గత పోరా టం చేశారన్నారు. ముందుగా సుందరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిప ఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు జీవి కొండారెడ్డి, చీక టి శ్రీనివా సరా వు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు టి. తిరు పతిరావు, బి. రఘురామ్, పి. కల్పన, కే. రమాదేవి, నగర కార్య దర్శి జి. రమేష్, తంబి శ్రీను, దామా శ్రీనివాసరావు, మహేష్, హుస్సేన్, ప్రజాసం ఘాల నాయకులు షెమ్మి, ఎంఎల్వి ప్రసాదరావు, కె. బాబు, వినోద్, జి. నర్సయ్య, యస్. నరసింహారావు, బి. వెంకట్రావు, జ్యోతి, సువర్ణరాజు, కే. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కౌన్సిలర్‌గా శ్రీనివాసులు ఎన్నిక

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఏ.పి.టి.ఎఫ్ కౌన్సిల్ సమావేశంలో జరిగిన జిల్లా ఎన్నికలలో మరలా రాష్ట్ర కౌన్సిలర్ గాఎన్నికైన వై. శ్రీనివాసులుకీ, రెండవసారి జిల్లా అదనపు కార్యదర్శిగా ఎస్.హెచ్. కబీర్, జిల్లా ఉపాధ్యక్షునిగా టి.పాండురంగస్వామి, జిల్లా కార్యదర్శిగా జి.పాండు ఎన్నిక అయినందుకు, జిల్లా అకడమిక్ కమిటీ సభ్యునిగా డి.వెంకటేశ్వర్లు ఎన్నికైనందుకు గిద్దలూరు మండలం ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షులు బి.దేవస హాయం, ప్రధాన కార్యదర్శి ఎస్కె ఆరీఫ్, కొమరోలు మండలం అధ్యక్షులు కె.సి.శేఖరాచారి, ప్రధాన కా ర్యదర్శి డి.వి.పిచ్చయ్య, రాచర్ల మండలం ఏ.పి.టీ.ఎఫ్ అధ్యక్షు రాలు వి.హిమవతి అభినందనలు తెలిపారు. వీరందరూ ప్రభుత్వ విద్యా రంగాన్ని పరిరక్షించుటకు, ఉపాధ్యాయుల సమస్యలు పరి ష్కరిం చటానికి, జిల్లాలో సంఘ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## వర్షం నీటి తొలగింపుకు ప్రత్యేక చర్యలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి మండలం లోని కోవిలంపాడు గ్రామంలో పంటపొ లాల నుండి చెరువుకు కాలువద్వారా వచ్చే వర్షపు నీరుకు అడ్డుగా చెట్లుపడిపోవడంతో కాలువనిండి సమీపంలో రహదారిపైకి రావడంతో వెంటనే సర్పం చ్ ఖాదరబీబుజ్జి గ్రామస్థులతో కలిసి పరిశీలించి ప్రొక్లెయినర్ ద్వారా చెట్లు తొలగించి కాలువద్వారా వర్షపునీరు సక్రమంగా పోయేవిధంగా చర్యలు చేపట్టారు. వర్షపు నీటికి సమీపంలో రహదారిపైన సచివాలయం వద్ద నీరుచేరడం రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటంతో వెంటనే చర్యలు చేపట్టిన సర్పంచ్ కృషికి పలువురు ప్రశంసించారు.

# కౌంటింగ్ రోజు 144 సెక్షన్ అమలులో ఉంటుంది: జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: మే 19న ఆదివారం రోజున బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో, జిల్లాలోని డిఎస్పీ లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల అనంతరం జరుగుతున్న పరిణామాల మీద, స్ట్రాంగ్ రూముల భద్రత మీద, కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు గురించి చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కౌంటింగ్ రోజు బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల కాంపౌండ్ వాల్ నుండి 100 మీటర్ల బయట బారికేడింగ్ చేయాలని, ఎటువంటి వాహనాన్ని లోపలికి అనుమతించకూడదని, ప్రధాన ద్వారం వద్ద అభ్యర్థులను, కౌంటింగ్ ఏజెంట్ లను, కౌంటింగ్ సిబ్బందిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించాలని, నియోజకవర్గాల ఆర్వోలు ముందుగానే కౌంటింగ్ ఏజెంట్లకు, అభ్యర్థులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, కౌంటింగ్ రోజు విధి విధానాల గురించి వివరించాలని, స్ట్రాంగ్ రూములను అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఓపెన్ చెయ్యాలని, కౌంటింగ్ సిబ్బందికి ముందస్తుగా బ్రీఫింగ్ చేయాలని ప్రతి నియోజకవర్గ కౌంటింగ్ లో సంబంధిత అర్.ఓ నే ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు అనంతరం జరుగుతున్న పరిణామాల మీద ప్రత్యేక నిఘా వుంచామని, ఇప్పటికే పలు ఘటనలపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినట్లు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా బైండోవర్లు చేస్తున్నట్లు, గతంలో బైండవర్ లు చేసినప్పటికీ ఎన్నికలలో అవాంఛనీయ ఘటనలకు, ఘర్షణ లకు పాల్పడిన వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆధ్వర్యంలో ఫైన్ వేసేలాగా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున జూన్ 6 వ తేదీ వరకు ఎటువంటి ర్యాలీలు, ఊరేగింపులు చేయటం గాని, బాణాసంచా కాల్చడం గాని నిషేధమని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న బాణాసంచా దుకాణదారులకు నోటీసులు అందించేలాగా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల యాజమాన్యాలు కూడా లూజు పెట్రోలు అనగా క్యాన్లు, బాటిల్ లలో కొట్టకుండా ఉండేట్టు నోటీసులు ఇస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ఆర్వోలు, జిల్లాలోని అందరు డిఎస్పి లు, ఇతర పోలీస్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పశువుల యజమానులకు అవగాహన



మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే పరిసర గ్రామాలలో గుంటూరు ఆర్ పి ఎఫ్ సెక్యూరిటీ కమిషనర్ సత్య వరప్రసాద్ ఏఎస్ఓ శైలేష్ కుమార్ ఆదేశాలతో నరసరావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర ఆధ్వర్యంలో మార్కాపురం ఆర్పిఎఫ్ ఎస్సై వెంకటేశ్వరరావు. రాయవరం కేత గుడిపి గ్రామ ప్రజలకు తెలియజేయడం ఏమనగా రైల్వే ట్రాక్‌కు సమీపంలో గల గ్రామలలో సంచరిస్తూ తమ పశువులను మేత కొరకు పశువుల యజమానులు రైల్వే ట్రాక్‌పై వదలడం వలన గత వారం రోజుల లో దాదాపు 20 బర్రెలు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురించి ప్రజలను ముందస్తుగా జాగ్రత్త పరచడం జరిగింది. ఇటువంటి సంఘటనకు బాధ్యులయినా పశువుల యజమానులుపై రైల్వే చట్టపరమయినా చర్యలు తీసుకొనబడునని తెలియజేశారు. ఈ చర్యల వలన ప్రజలు వారి విలువైన పశువుల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా వేగంగా వెళ్ళు చున్న రైలు ఢీ కొట్టడంతో రైలుకు కూడా అనేక సందర్భాలలో ప్రమాదం జరుగుతాయని తెలియజేశారు. రైల్వే ప్రమాదాలలో చనిపోయిన పశువుల యజమానులపై రైల్వే చట్టం ప్రకారం జైలు శిక్ష జరిమానా కూడా విధించబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్పిఎఫ్ కానిస్టేబుల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు సంఘీభావం



బాపట్ల, మేజర్‌న్యూస్: ఇంటర్నేషనల్ ఎయిడ్స్ క్యాండిలైట్ మెమోరియల్ డే-2024 సందర్భంగా రాష్ట్ర ఏపీశాక్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశానుసారం బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ ,టి.బి, లెప్రసీ నియంత్రణ విభాగం వారు నిర్వహించిన ర్యాలీని(ఇంటర్నేషనల్ ఎయిడ్స్ క్యాండిలైట్ మెమోరి యల్ డే-2024 ) జిల్లా ఎయిడ్స్ ,టి.బి లెప్రసీ అధికారి డాక్టర్ సి.వి.రమాదేవి జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభిం చినారు ర్యాలీ డి ఎం హెచ్ ఓ ఆఫీసు నుండి ప్రారం భమై శివాలయం మీదుగా పాత బస్టాండ్ చేరుకుం ది.అక్కడ మానవహారం నిర్వహించినారు. తర్వాత అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధి కారి డాక్టర్ సి.వి రమాదేవి మాట్లాడుతూ ప్రజలం దరూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండా లని, ఈ ఎయిడ్స్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని ఎవరైనా ఎయిడ్స్ వ్యాధికి గురి అయినట్లయితే ప్రభుత్వం వారు ఏ ఆర్ టి సెంటర్స్ ద్వారా ఇచ్చే మెడిసిన్ క్రమం తప్పకుండా తీసుకోవాలని దాంతోపా టు మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే సంపూర్ణమైన ఆరోగ్యంతో జీవించవచ్చు అని చెప్పారు. తర్వాత హెచ్ ఐ వి/ఎయిడ్స్ తో మరణించిన వారికి కొవ్వతులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపిసాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ సయ్యద్ జానీభాషా ,జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ షేక్.సాధిక్,జిల్లా ఆశ వర్కర్స్ సూపర్వైసర్, ఏపీ ఎస్ ఏ సి ఎస్ కౌన్సిలర్స్, ల్యాబ్టెక్నీషియన్స్ ,జిల్లా లెప్రసీ, టి.బి నివారణ సిబ్బంది,జిల్లా విహాన్ ప్రాజెక్ట్ సిబ్బంది, పీఎస్కే కాలేజ్ ఆఫ్ నర్సింగ్ స్టూడెంట్స్,ఆశ వర్కర్స్, జిల్లాలోని టి ఐ ఎన్ జి ఓ, వైద్య ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం సిబ్బంది పాల్గొని జయప్రదం చేశారు.

# వృద్ధురాలు దారుణ హత్య



- కల్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వృద్ధురాలు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు
- కేసు నమోదు, అనుమానితులను విచారణ





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం రెడ్డిపాలెం నందు గుడిపల్లి నాగేశ్వరమ్మ(75)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసినట్లు రెండో పట్టణ సిఐ జగదీష్ తెలియజేశారు. వివరాల్లోకెళ్తే గుడిపల్లి నాగేశ్వరమ్మ కల్లు అమ్ముకుంటూ తన జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేదని, రోజులాగే కల్లుగీసే కార్మికుడు ఉదయాన్నే ఆమె ఇంటికి కల్లు తీసుకుని రాగానే నాగేశ్వరమ్మను లేపగా ఎన్ని సార్లు పిలిచినను లేవక పోవడంతో అనుమానం వచ్చి మృతురాలు కుమారుడు ప్రకాష్‌రావుకు సమాచారం అందించారు. ఆయన చుట్టుపక్కల వారిని లోపల గోడ దూకి లోపలికి వెళ్లి చూడ వలసిందిగా చెప్పినట్టు తెలిసింది. ఈలోపు ఒంగోలులో డ్యూటీ నిమిత్తం వెళ్లిన కుమారుడు ప్రకాష్ రావు తిరిగి ఇంటికి చేరుకున్నారు. ఇంటి బయట ఉన్న తల్లి మృతదేహాన్ని చూసి నిశ్చేస్తుడయ్యాడు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెంటనే పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని అన్ని కోణాలలో వివరాలను సేకరించడం జరిగింది. డాగ్ స్క్వాడ్ ను రంగంలో దించి వివరాలు సేకరించడం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారుగా అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఆమె ముక్కు, మెడపై గాయాలు ఉన్నట్లు వారు గుర్తించారు, ఇంటిలో చిందరవందరగా వస్తువులు పడి ఉండటంతో నిశితంగా క్లూస్ టీమ్ ద్వారా పరిశీలించడం జరిగింది. నిందితులు మృతురాలి చేతికి గల రోల్డ్ గోల్డ్ గాజులను, ఆమె చెవికి ఉన్న కమ్మలు తీసుకుని వెళ్ళినట్లు గుర్తించారు. ఈ కేసును అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ సిఐ జగదీష్ తెలియజేశారు. ప్రాథమికంగా ఆమె ఇంటి వద్దకు కళ్ళు త్రాగడానికి వచ్చిన వాల్లను కూడా విచారణ చేపట్టామన్నారు. డాగ్ స్క్వాడ్ మృతురాలు ఇంటి వద్ద నుండి అదే రోడ్డు నందు గల రెండు ఏటీఎం గది వద్ద ఆగి, తిరిగి కొత్తపట్నం బస్టాండ్ వరకు వచ్చి ఆగినది. అప్పటి నుండి సాయంత్రం వరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి ప్రాథమిక విచారణ చేపట్టి మృతురాలు మూడు రోజుల క్రితం పని లోనికి చేరిన ఇద్దరు పనివాళ్ళను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిసింది. సంఘటనా స్థలాన్ని ఒంగోలు డివిజనల్ డిఎస్పి కిషోర్ కుమార్, క్రైమ్ అడిషనల్ ఎస్పీ శ్రీధర్ రావులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ దర్యాప్తులో రెండవ పట్టణ సిఐ జగదీష్, కొత్తపట్నం ఎస్సై సాంబశివరావు, డాగ్ స్క్వాడ్, స్థానిక పోలీసులు ఉన్నారు. మృతురాలి కుమారుడు ప్రకాష్‌రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ సీఐ జగదీష్ తెలిపారు.